# అత్యంత భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

**చీరాల, జూలై 17,పెన్ పవర్**

తొలి ఏకాదశి పర్వదినాన్ని పుర స్కరించుకొని, చీరాలలోని ఆల యాలన్నీ భక్తులతో కిటకిట లా డాయి. పేరాల ముత్యాలపేట లోని, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి చెట్టువద్ద, భక్తులు లక్షమల్లెల తో అమ్మవారికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. చీరాల బా ర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు,లక్ష్మీ దంప తులు,బత్తుల వెంకటేశ్వర రెడ్డి, ధనలక్ష్మి దంపతులు, దామర్ల గోపి, రాధిక దంపతులు ప్రత్యే క పూజలలో పాల్గొన్నారు. అమ్మ వారి చెట్టును బంగారు అభరణాలతో ప్రత్యేకంగా అలంకరించారు.కూరగాయ లతో అమ్మవారి చెట్టుకు అలం కరణ చేసారు. లక్ష మల్లెల అ ర్చన, గణపతి హోమం నిర్వ హించారు. తెలుగువారి తొలి పండుగ అయిన తొలి ఏకాదశి రోజు, నియమ నిష్ఠలతో, ఉప వాస దీక్షలను అచరిస్తే, సకల పాపాలు తొలిగి, ఆయురారో గ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్దిస్తా యని, అర్చకులు తెలిపారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.అనంతరం భారీ అన్న సమారాధన కార్య క్రమం జరిగింది.



పెన్ పవర్
ప్రకాశం
బాపట్ల । । నెల్లూరు

## రొట్టెల పండగకు
# తొలిరోజు భక్తుల రద్దీ

- సుమారు లక్ష మందికి పైగా విచ్చేసిన భక్తులు
- 40 వేల మందికి పైగా భక్తులకు ఉచిత అన్నదానం
- పోలీస్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర సేవలు
- పటిష్ట పోలీసు బందోబస్తు
- పక్కాగా ఏర్పాట్లు ... సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు
- ప్రశాంత వాతావరణంలో రొట్టెలు మార్చుకున్న భక్తులు



**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు జూలై 17**

నెల్లూరు బారాషహీద్ దర్గాలో ప్రారంభమైన రొట్టెల పండుగకు తొలి రోజు భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు లక్ష మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ శర్మద ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం... కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి.

**పటిష్ట బందోబస్తు...:**

దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ అవుట్ పోస్ట్ ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు.

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్...:** దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా

తరువాయి 4లో..





## రాచర్ల ఫారం గ్రామ పొలాల్లో
# పులి సంచారం?

**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

రాచర్ల మండలం రాచర్లఫారం పరిసర పొలాల్లో చిరుత పులి సంచరించినట్లు ప్రజలు గుర్తించారు గ్రామానికి చెందిన కొందరు ప్రజలు గ్రామ పరిసర పొలాల్లో తిరుగుతుండగా పులి సంచరించిన అడుగులను గుర్తు పట్టారు దీంతో సమాచారాన్ని అటవీ శాఖ అధికారులకు తెలియజేయడంతో ఆ శాఖ అధికారులు ఎఫ్ ఎస్ ఓ జమాల్ బాషా శ్రీనివాస్ రెడ్డి లు సంఘటన స్థలానికి చేరుకొని అడుగులను పరిశీలించారు అడుగులను బట్టి పులి సంచరించినట్లు నిర్ధారించి ప్రస్తుతం స్పాట్ కెమెరాలు ఏర్పాటు చేసి రెండు రోజులు పరిశీలించి చూస్తామని పులి సంచరిస్తున్నట్లు వాటి ద్వారా గుర్తిస్తే తక్షణమే బోన్లు ఏర్పాటు చేసి బంధించడం జరుగుతుందని గ్రామస్తులకు తెలిపారు ప్రస్తుతం ప్రజలు

తరువాయి 4లో..



## టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు
# అటానమస్ హోదా

**కందుకూరు పెన్ పవర్, జూలై 17:**

టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరుకు యూజిసి (యూనివర్శిటీ గ్రాంట్స్ కమీషన్) వారు 2024-25 విద్యా సంవత్సరం నుంచి అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా ఇవ్వడం జరిగింది. ఈ అటానమస్ హోదా 10 సంవత్సరాలు పాటు అమలులో ఉంటుందని, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆటానమస్ హోదా రావడం వల్ల, కళాశాల మరింత అభివృద్ధి చెందడంతో పాటు విద్యార్థుల యొక్క జ్ఞానాన్ని మరియు ఉపాధి కల్పన నైపుణ్యాల్ని మరింతగా పెంపొందించడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ హోదా వలన కళాశాల తమ



సిలబస్ ను తామే రూపొందించుకునే వెసులుబాటు, కళాశాల విద్యార్థులకు తామే ఫైనల్ పరీక్షలు నిర్వహించుకునే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ స్వేచ్ఛ వలన విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే అనేక నూతన కోర్సులను ప్రవేశపెట్టి వారిని నూతన సమాజ అవసరాలకు తగ్గట్టుగా తీర్చిదిద్దవచ్చునని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలోనే రాష్ట్రంలోనే అత్యధిక సిజిపిఏ 3.44 స్కోరు తో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించటం, అటానమస్ హోదా సాధించటం కళాశాల యొక్క ప్రతిభా పాటవాలకి ఒక గీటురాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ

తరువాయి 4లో..

## దళిత ఉద్యమ
# దిక్సూచి కారంచేడు..

అంటరానితనం ఆర్థిక అణిచివేతగా మారింది.

దళితులు అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలి.

దళిత నేత నీలం నాగేంద్ర..




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,17**

కారంచేడు నరమేధం దళిత ఉద్యమానికి దిక్సూచి అని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు.ఒంగోలులోని తన కార్యాలయంలో బుధవారం కారంచేడు మారణకాండ 39వ స్మారక కార్యక్రమంలో మృతులకు నాగేంద్ర నివాళి అర్పించారు.అనంతరం నాగేంద్ర మాట్లా డుతూ, కారంచేడు ఉద్యమానికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయన్నారు.వందేళ్ల తర్వాత కూడా కారంచేడు మృతవీరులను దేశవ్యాప్తంగా దళితులు స్మరించుకుం టారన్నారు. కారంచేడుకు ముందూ - కారంచేడు తర్వాత భారతదేశంలో అనేక చోట్ల దళితుల్ని కిరాతకంగా హత్య చేశారన్నారు.బీహార్,తమిళనాడు రాష్ట్రాల్లో జరిగిన మారణకాండలు, ఘటనలుగా మిగిలిపోయాయే తప్ప, ఉద్యమంగా రూపం తీసుకోలేదన్నారు.ఆంధ్రప్రదేశ్లో కూడా కారంచేడు తర్వాత జరిగిన వేంపెంట, లక్షింపేట మారణకాం డలపై నడిచిన ఉద్యమాలు రాష్ట్రస్థాయికే పరిమితమ య్యాయన్నారు. కారంచేడు ఉద్యమం దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టుకున్న ఉద్యమం అన్నారు.కారంచేడు చుట్టుపక్కల బలమైన ఎస్సీ పాలేలు ఉండటం, కారంచేడు, చీరాలకు దగ్గరగా ఉండటం, చీరాలలో రైల్వే స్టేషన్ ఉండటం, చీరాల, చుట్టుపక్కల గ్రామాల మాలలు స్థానికంగా అండగా నిలవడం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం,దేశంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉండటం, అప్పటివరకు కులాన్ని గుర్తిం చడానికి ఇష్టపడని నక్సలైట్లు కులాన్ని గుర్తించటం, వర్గం కొమ్మన కూర్చున్న కమ్యూనిస్టులు కులాన్ని అంగీకరించటం, ఆత్మగౌరవం కోసం వేలాదిమంది ఎస్సీ యువత చదువుల్ని, వృత్తుల్ని వదులుకొని దళిత మహాసభ ఉద్యమంలోకి రావడం, కులం చెప్పుకోవ డానికి ఇబ్బంది పడే ఎస్సీ,ఎస్టీ,బీసీలు కారంచేడు ఘటన జరిగాక కులం చెప్పుకోవడమే ఆత్మగౌరవమని భావించడం, కారంచేడు నరమేధానికి ప్రతీకారంగా, మావోయిస్టు పార్టీ ముఖ్యమంత్రి

తరువాయి 4లో..

## ఆపరేషన్ థియేటర్ను
# ప్రారంభించిన ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

పట్టణంలోని ముప్పారోశయ్య హాస్పిటల్ లో అత్యాధునిక ల్యాబ్ వార్ ఆపరేషన్ థియేటర్, డిజిటల్ ఎక్సరేమిషన్ను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వ రరావు బుధవారం ప్రారంభించారు. అంతకుముందు హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ ముప్పా పేరయ్య, శైలజ దంపతులు, ఎమ్మెల్యే కి ఆత్మీయ స్వాగతం పలికారు. పేదలకు సైతం మెరుగైన వైద్యం అందించాలని పేరయ్యకు ఇంటూరి సూచించారు. ఈకార్యక్రమంలో కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు

తరువాయి 4లో..

## పలు సమస్యలపై ఎమ్మెల్యే కావ్యని కలిసి
# వినతి పత్రం

**కావలి పెన్ పవర్ జులై 17**

కావలి పట్టణములు సిపి ఎం పార్టీ నాయకులు బుధ వారం కావలి శాసనస భ్యులు కావ్య కృష్ణారెడ్డికి పలు సమస్యలపై వింత పత్రాన్ని అందించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి మాట్లాడుతూ, ప్రజా సమ స్యలను ఎమ్మెల్యే దృష్టికి

తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

# రొట్టెల పండగకు తొలిరోజు భక్తుల రద్దీ











విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను వినియోగించుకుంటున్న భక్తులు..:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మొదటిరోజు సుమారు 500 మంది పైగా భక్తులకు బిపి, రక్త పరీక్షలు, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ...:** స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం...:** రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన తాగునీటిని స్టాల్స్ ఏర్పాటు చేసి మున్సిపల్ అధికారులు అందజేస్తున్నారు.

**ప్రత్యేకంగా మీడియా పాయింట్...:** రొట్టెల పండుగ కవరేజ్ నిమిత్తం దర్గాకు విచ్చేస్తున్న మీడియా వారికి ప్రత్యేకంగా జిల్లా సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్ ను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ కేంద్రం నుంచి తమ విధులు నిర్వహిస్తూ రొట్టెల పండుగ విశేషాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నారు.

### రాచర్ల ఫారం గ్రామ పొలాల్లో

# పులి సంచారం?



అప్రమత్తగా ఉండాలని గుంపులుగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ అధికారులు గ్రామస్తులకు తెలిపారు. ఇటీవలే గిద్దలూరు మండలంలోని దేవనగరం సమీపంలో పాత పేపర్ మిల్లు వద్ద చిరుత సంచరిస్తూ పాడు పడిన బావిలో పడి పోగా అటవీ శాఖ అధికారులు రెండు రోజులు రిస్క్ టీమ్ ద్వారా బోను పెట్టి బంధించి అడవిలో వదిలారు కాకుండా చలమ లో ఒక మహిళను చంపింది అదే గ్రామ సమీపంలో రైల్వే ట్రాక్ పనిచేస్తున్న వ్యక్తి పై దాడి చేసింది గాయపడిన ఆ వ్యక్తిని వైద్య శాలలో చికిత్స పొందుతూ మరణించాడు ఈ ప్రాంతంలో పలు మార్లు చిరుత సంచరిస్తుండటం తో ఫారం గ్రామస్తులు భయకంపితులౌతున్నారు

### దళిత ఉద్యమ

# దిక్సూచి కారంచేడు..

వియ్యంకుడ్ని ఆయన ఇంటికి వెళ్లి మరీ కాల్చి చంపటం వంటి అనేక ప్రత్యేకతలు, అనుకూలతలు కారంచేడును దళిత ఉద్యమాలకు దిక్సూచిగా మార్చాయన్నారు. కారంచేడు,చుండూరు తరువాత అగ్రవర్ణ బూర్జువా పార్టీలు దళితుల పట్ల తమ పంధాను, అజెండాను మార్చుకున్నాయన్నారు. గతం లో భౌతిక దాడులు ఎక్కువగా జరిగేవని, నేడు అంట రానితనం, వివక్ష స్థానంలో ఆర్థిక అణచివేత కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రకృతి సంపద మీద అగ్రకులాల అజమాయిషీ పెరిగిందన్నారు. దళితుల భూమి అగ్ర కులాల చేతుల్లోకి నిరాటంకంగా వెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవోలను జారీ చేసిందన్నారు. ఇందిరమ్మ టైంలో ఎస్సీ, ఎస్టీలకు 5 సెంట్లు ఇంటి స్థలానికి ఇస్తే, వందల ఎకరాల్లో ప్యాలెస్లు కట్టుకున్న అగ్రకుల పాలకులు ఎస్సీ ఎస్టీల ఇంటి స్థలాన్ని ఒక్క సెంటుకు పరిమితం చేశారన్నారు. భూమి కొనుగోలు పథకం నిలిపివేశారన్నారు. సబ్సిడీ రుణాలను ఇవ్వటం లేదన్నారు. స్వయం ఉపాధి పథకాలను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చే బీమా డబ్బులకు కూడా అడ్డమైన ఆంక్షల్ని, అడ్డగోలు నిబంధనల్ని పెట్టారన్నారు. రాష్ట్రంలో దళితులకు స్మశాన భూములు కూడా లేని గ్రామాలు 70 శాతం పైనే ఉన్నాయన్నారు. అగ్ర కులాలకు ఓట్లు వేయాలి కాబట్టి, జైల్లో ఖైదీలకు మల్లే,ఎస్సీ,ఎస్టీ,బీసీలు బ్రతకడం కోసం టయానికి అంత టిఫిన్, ఇంత భోజనం పెడుతున్నట్టుగా, సంక్షేమ పథకాల పేరుతో ప్రజల్ని లబ్ధిదారులుగా మార్చారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగార్చాలని, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తొలగించాలని, ఎస్సీ ఎస్టీలకు సామాజిక భద్రత ఇచ్చిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని ప్రయత్నించిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. అణగారిన కులాల రక్షణ, సంక్షేమం కోసం కట్టుబడిన రాజ్యాంగాన్ని, అగ్రవర్ణాలను అభివృద్ధి చేసుకునేందుకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం సవరణ చేసుకున్నారన్నారు. కొన్ని దశాబ్దాల పాటు 50 శాతం రిజర్వేషన్లు మించకూడదని మభ్యపెట్టి, 10 శాతం రిజర్వేషన్లను తమ కులాలకు అగ్రవర్ణ పాలకులు కట్టబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో దళిత వ్యతిరేక చర్యలు ఇన్నేసి జరుగుతున్నా, దళితులు అంబేద్కర్ ఆశించిన స్థాయిలో ప్రశ్నించడం లేదన్నారు. దళితుల మనుగడ కోసం ఆత్మగౌరవ ప్రతిఘటన పోరాటాలు అనివార్యమని, రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకోవడానికి దళితులు ఐక్యంగా, అప్రమత్తంగా ఉండాలని నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కాకుమాను రవి, ఎరమాల శ్రీను, వరకుమార్, బొనిగల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

### టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు

# అటానమస్ హోదా

విధమైన ఘనతను సాధించడానికి సహకరించిన కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతన సిబ్బందికి, మరీ ముఖ్యంగా కళాశాల అభివృద్ధికి ఎంతో సహకరించిన పూర్వ విద్యార్థులకు, దాతలకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాలకు ఎంతో సహకరించిన ప్రజా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అటానమస్ హోదా వచ్చిన సదవకాశాన్ని కందుకూరు మరియు పరిసర ప్రాంత విద్యార్థిని విద్యార్థులు అందరూ వినియోగించుకొని, కళాశాలలో చేరి తమ బంగారు భవిష్యత్తుకు మాటలు వేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

### ఆపరేషన్ థియేటర్‌ను

# ప్రారంభించిన ఇంటూరి



దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ముప్పా మోహన్ రావు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, పలువురు పాల్గొన్నారు.



### పలు సమస్యలపై ఎమ్మెల్యే

# కావ్యని కలిసి వినతి పత్రం

తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇప్పించాలని టిడ్కో గృహాలఅన్నిటిని లబ్ధిదారులకు ఇప్పించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కావేరి కుంట దగ్గర నివాసముంటున్న కుటుంబాల ప్రమాద స్థితిలో ఉన్నాయని, అక్కడ కొత్తగా వారికి గృహాలు నిర్మించి గిరిజనులకు ఇవ్వాలని, అలాగే పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని యంగయ్య గారి పాలెం కు తాగునీరు అందించాలని చుట్టుపక్కల ప్రాంతాల లో ఆక్రములకు గురైన ప్రభుత్వ భూములను భూములను గుంతలను పంట కాలువలు ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుని తట్టు చర్యలు చేపట్టాలని మందాటి చెరువు చుట్టూ ఫంచింగ్ ఏర్పాటు చేసి ఆక్రమాలు గురి కాకుండా చూడాలని తెలిపారు. జగనన్న ఇళ్లపై ఉన్నతాధికారులు చేత విచారణ జరిపించి అక్కడ జరిగిన అవకతకులపై బాధితులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను పెంచాలని డైలీ కార్మికులను అవుట్సోర్సింగ్లోకి చేర్చేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి ఈ సమస్యలను తీసుకుపోవడం జరిగిందని తెలిపారు. శాసనసభ్యులు స్పందిస్తూ సమస్యలను పరిష్కారానికి దశలవారీగా కృషి చేస్తానని పరిష్కారంలో మీ సహాయం కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి. కృష్ణయ్య, కే. చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పర్వదిన ఉపవాసా దీక్షలో యువకులు

గత రెండు రోజులుగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం యువకులు.

పెద్ద సరిగేసు సందర్భంగా గుండాలకు భారీగా తరలించిన వంట కలప.

ఉవ్వెత్తున లేచి పడుతున్న అగ్నికీలలు -పీర్ల చావిడిలలో ప్రత్యేక ఫాతేహాలు నిర్వహణ.

కులమతాలకు అతీతంగా నైవేద్యం సమర్పించిన భక్తులు.







**కొమరోలు పెన్ పవర్ జూలై 17**

మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం యువతీ యువకులు గత రెండు రోజులుగా ఉపవాస దీక్షలు చేపట్టారు. రంజాన్ మాసంలో ఉపవాసా దీక్షలు ఉండే ముస్లింలు మొహరం పండుగ సందర్భంగా కూడా రెండు రోజులు పాటు ఉపవాసా దీక్షలు చేపట్టడం ముస్లిం సాంప్రదాయమని మత పెద్దలు చెబుతున్నారు. ఆ మేరకు గత రెండు రోజులుగా ముస్లిం యువతీ యువకులు ఉపాసదీక్షలలో ఉంటున్నారు. బుధవారం సాయంత్రం నిర్వహించిన మగరీబ్ నమాజుకు హాజరైన యువకులు ఉపవాస దీక్షను విరమించారు. ఇక మొహరం వేడుకల్లో భాగంగా బుధవారం పెద్ద సరిగేసును నిర్వహించారు. చావిల ముందు ఏర్పాటుచేసిన అగ్నిగుండాలకు భక్తులు భారీ ఎత్తున వంట కలపను చేర్చి నిప్పు పెట్టడంతో అగ్నిగుండాలలో మంటలు ఉవ్వెత్తున లేచి పడుతున్నాయి. ఇక పీర్ల సావిడిలలో భక్తులు కులమతాలకు అతీతంగా హాజరై తమ ఇష్ట దైవమైన పీర్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీనితో పీర్ల చావిడుల ప్రాంగణాలు భక్తులతో నిండి కళకళలాడాయి .బుధవారం అర్ధరాత్రి తర్వాత నుంచి పీర్లతో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు.

# పొదిలిలో ఘనంగా మొహరం వేడుకలు

**పొదిలి, ఎం పవర్ జూలై 17**



పొదిలిలో మొహరం వేడుకలు ఘనంగా జరిగాయి మొహరం పండుగ చివరిరోజైనా బుధవారం నాడు పేర్ల ఊరేగింపును ఎంతో అట్టహాసంగా నిర్వహించారు అలాగే పీర్ల మిలాఖత్ కార్యక్రమం ఎంతో వైభవంగా, అతి శ్రద్ధలతో జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముస్లింలతో పాటు హిందూ సోదరులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమలపాకులను వెదజల్లి తమ భక్తీ ప్రవక్తలను చాటుకున్నారు అంతకు ముందు రోజైనా మంగళవారం రాత్రి పట్టణంలోనే పీర్ల చావిడిలా వద్ద పేర్లు గుండంలో ప్రవేశించే కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరుపుకున్నారు మొహరం పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ రావు నేతృత్వంలో పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ జి కోటయ్య తో పాటు సర్కిల్ పరిధిలోని సబ్ ఇన్స్పెక్టర్లు, ప్రత్యేక పోలీసు బలగాలు శాంతి భద్రతలను పర్యవేక్షించాయి.

# చదువుతోనే ఉన్నతస్థానం లభిస్తుంది..



స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,17

చదువుతోనే అనుకున్న లక్ష్యాలు సాధించగలుగుతారని,ఉన్నత స్థానాలకు చేరుకోవడం సాధ్యం అవుతుందని జీజీహెచ్ న్యూరోసర్జన్ డా.వలిబాబు షేక్ అన్నారు.ముస్లిం స్వాతంత్ర్య పోరాట యోధుల చరిత్రను వివరిస్తూ రూపొందించిన నోట్ బుక్ స్టిక్కర్లను బుధవారం ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు.చదువుతో పాటుగా క్రీడల్లో రాణించాలని, క్రమశిక్షతో బాధ్యతగా మెలగాలని చెప్పారు.పేదరికానికి పరిష్కారం చదువు ఒక్కటే అని దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ సాలర్, ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి,రిటైర్డ్ ఎస్ఐ షేక్ ఖాసీం,షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన పరిటాల సురేష్



దర్శి, పెన్ పవర్ జులై 17

ప్రకాశం జిల్లా ఎస్పి ఏ ఆర్ దామోదర్ ని టీడీపీ ప్రకాశం జిల్లా మాజీ లీగల్ సెల్ అధ్యక్షుడు పరిటాల సురేష్ మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేశారు.

# రామాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన డా. గొట్టిపాటి లక్ష్మీ



దర్శి, పెన్ పవర్ జులై 17

దర్శి పట్టణం లోని అద్దంకి రోడ్డు లో గల రామాలయం దేవస్థానం నందు పవిత్ర తొలి ఏకాదశి పర్వదిన ఈ రోజు నుండి ప్రతి రోజు 50 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ వారితో పాటుగా మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు , దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఉన్నారు. దర్శి లోని ప్రముఖుల దాతల సహాయం తో ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# బైక్ ను ఢీకొన్న టిప్పర్..

## తండ్రి మృతి..కూతురికి తీవ్ర గాయాలు..

స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై,17

ప్రకాశం జిల్లా సంతనూతలపాడు మండలం మద్దులూరు గ్రామం లో రొయ్యల ఫ్యాక్టరీ వద్ద బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు ఒంగోలు నుండి కొండేపి మండలం నేతివారిపాలెంకు ద్విచక్ర వాహనం పై వెళ్తున్న తండ్రి కుమార్తె కు టిప్పర్ ఢీ కొట్టిందని తెలిపారు.సంఘటన స్థలంలోనే తండ్రి రావేల వెంకటరావు మృతి చెందగా కుమార్తెకు తీవ్ర గాయాలు అవ్వడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





# బాటా షూస్ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల..

## విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఎంపీ మాగుంట,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్..







స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై 17

ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని రమ్య హోటల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాటా షూస్ షోరూంను రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు.బుధవారం జరిగిన కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ నాణ్యత నమ్మకానికి పెట్టింది పేరుగా బాటా షూస్,చప్పల్స్ మంచి బ్రాండ్ గా ఇండియాలో గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.బాటా షూ స్టోర్ దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాపించి వినియోదారుల మన్ననలను పొందిందన్నారు.దేశ వ్యాప్తంగా వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డానియల్ బాటా షూస్ స్టోర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జనరల్ మేనేజర్ ఆసిష్ అబ్రహం, ఆంధ్రప్రదేశ్ రిటైల్ స్టోర్ మేనేజర్ సుర్ విద్యాసాగర్, బాటా షూస్ స్టోర్ డిస్ట్రిక్ట్ మేనేజర్ లు పాల్గొన్నారు.అతిథుల ను స్టోర్ మేనేజర్ షేక్ ఆసిఫ్ సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి పుష్పగుచ్ఛలు అందచేశారు.

# జిల్లా ఎస్పీకు శుభాకాంక్షలు తెలిపిన మాగుంట,దామచర్ల, షేక్ రియాజ్..








స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, జులై ,17.

ప్రకాశం జిల్లా ఎస్పీగా ఏ అర్ దామోదర్ బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి పూల కుండీల ను అందచేశారు.అనంతరం జిల్లాలోని పరిస్థితులపై చర్చించారు.

# మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విజ్ఞాన సదస్సు



కావలి పెన్ పవర్ జులై 17

కావలి పట్టణంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు బుధవారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ మెంబర్ మరియు న్యాయవాది ఇసుకల సాయిప్రసాద్ నిర్వహించారు. అనంతరం న్యాయవాది సాయి ప్రసాద్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ మరియు తలకు గాయాలు వంటి వాటి నుంచి రక్షించుకోవచ్చు ,అని అలాగే సుఖవంతమైన ప్రయాణాన్ని చేయవచ్చునని, అలాగే బైక్ మీద వెళ్లే వాహన చదువులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని లేనియెడల సంబంధిత అధికారులు జరిమానాలు విధిస్తారని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రవాణా శాఖ నియమించిన నిబంధనల ప్రకారమే డ్రైవింగ్ చేయాలని నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టం తన పని తను చేసుకోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆర్. శ్రీనివాసులు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి. రవి ప్రకాష్ లోక్అదాలత్ మెంబర్ కొండారెడ్డి, న్యాయవాది కే. చంద్రశేఖర్ రెడ్డి డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.

# దివ్యాంగురాలు మరియమ్మకు వీల్ చైర్ అందజేత

**పుట్టుకతోనే పోలియో వ్యాధికి మంచానికి పరిమితమై జీవిస్తున్న మరియమ్మ**

**మరియమ్మ పరిస్థితిని తెలుసుకొని చలించిపోయిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు.**

**వీల్ చైర్ పంపిణీ చేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్కు మరియమ్మ ఆమె కుటుంబ సభ్యులు ధన్యవాదాలు.**

కొమరోలు పెన్ పవర్ జూలై 17

పుట్టుకతోనే పోలియో వ్యాధికి మంచానికి పరిమితమై జీవిస్తున్న ఎడమకల్లు గ్రామానికి చెందిన మరియమ్మకు బుధవారం దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ చేశారు కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామానికి చెందిన 24 సంవత్సరాల వయస్సు గల మరియమ్మ పోలియో వ్యాధి తో బాధపడుతున్నది పుట్టుకతోనే ఆమెకు పోలియో వ్యాధి సోగింది దీనితో ఆమె తల్లిదండ్రులు మరియమ్మకు సేవలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కనీసం ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు కూడా మరియు తీవ్ర ఇబ్బందులు పడుతున్నది మరియమ్మ పరిస్థితి గురించి సమాచారం అందుకున్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబు తమ తోటి సభ్యులతో కలసి వీల్ చైర్ కొనుగోలు చేశారు ఆ మేరకు బుధవారం పిడమకలు గ్రామానికి వెళ్లిన లుక్కు శరత్ బాబు ఆర్గనైజేషన్ సభ్యులు మరియమ్మకు వీల్ చైర్ అందజేశారు ఆ మేరకు మరియమ్మ ఆమె కుటుంబ సభ్యులు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ కు ధన్యవాదాలు



తెలిపారు గ్రామస్తులు కూడా దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు ఆ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కారుమంచి చిన్న పీరయ్య, సుమన్ , రామ్మోహన్, అనిల్, నాగేంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడు సిద్ధూ కుమారుడి బారసాలలో ఎమ్మెల్యే కావ్యా దంపతులు





కావలి పెన్ పవర్ జులై 17

కావలి పట్టణములు పేద ప్రజలకు అన్నదాతగా పిలువబడుతున్న మరియు జనసేన పవన్ కళ్యాణ్ అభిమాని అయిన సిద్దు జనసేన ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రారంభించి పేద ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కావలి పట్టణంలో ప్రజలకు సుపరిచితుడైన స్థానిక పుల్లారెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న సిద్దు కుమారుడి బారసాల కార్యక్రమం లో బుధవారం కావలి శాసనసభ్యులు కావ్య దంపతులు హాజరయ్యారు. ప్రేమపూర్వకంగా ఆప్యాయతో వారి కుమారుడ్ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబు, రాజకుమార్ చౌదరి, పొట్లూరు శ్రీనివాసులు, ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించిన ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ

గిద్దలూరు పెన్ పవర్ జులై 17



గిద్దలూరు పట్టణానికి చెందిన ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి పేద విద్యార్థులకు 50వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం యడ్లపల్లి గ్రామానికి చెందిన హుస్సేన్ బి, ఇస్మాయిల్ కొద్దిరోజుల క్రితం తండ్రిని కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తల్లి కూలి పనులకు వెళితే ఇల్లు గడుస్తుంది.ఇస్మాయిల్, హుస్సేన్ బి చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు నంద్యాల ఖాసిం వలి వారి చదువుల కోసం 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఫోన్ పే ద్వారా వారి అకౌంట్ కి నంద్యాల ఖాసీం వలి 50వేల రూపాయలు జమ చేశారు. ఇస్మాయిల్ ఇంటర్ ఫస్టియర్ చదువుతుండగా హుస్సేన్ బి ప్రస్తుతం బీఫార్మసీ చేస్తుంది. భవిష్యత్తులో కూడా వీరికి అండగా ఉంటామని ఫాతిమా స్వచ్ఛంద సేవ సంస్థ నంద్యాల ఖాసిం వలి వెల్లడించారు.

# తొలి ఏకాదశి వేడుకలు



పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 17

పట్టణంలోని మరియు మండలంలోని అన్ని దేవాలయంలో తొలి ఏకాదశి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ హిందువుల తొలి పండుగగా ఖ్యాతిచెందిన తొలి ఏకాదశి పండుగకు ప్రత్యేక స్థానమున్నది. సంవత్సరంలో వచ్చే 24 ఏకాదసులలో ఆషాడ శుద్ధ ఏకాదశినాటి నుండి శ్రీ మహా విష్ణువు నాలుగు నెలలపాటు క్షీర సాగరంలో శేషతల్పంపై శయనిస్తాడు. ఈ రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించినచో విశేష ఫలితాలు మనకు కలుగుతాయని పురాణాలు తెలియజేస్తూన్నాయి. తొలి ఏకాదశి రోజున ఉపవాసం వుండి, జాగరణ చేసి, శ్రీ మహా విష్ణువును పూజించి నిర్వహించారు. అన్నారు అనంతరం పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలన్న దర్శి జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్

దర్శి ,పెన్ పవర్ జూలై 17

మన జనసేన పార్టీ అధినేత మరియు ఆంధ్ర రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జులై 18 నుంచి 28 వరకు జరగనున్న 4వ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యకమంలో ప్రతి ఒక్క జనసేన నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని దర్శి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గరికపాటి వెంకట్ అన్నారు. అలాగే కొత్త సభ్యత్వ నమోదుతో పాటు , సభ్యత్వ రెన్యూవల్ కార్యక్రమం జరగాలని ఐదు మండలాల పార్టీ నాయకులను కోరారు. అంతేకాకుండా పవర్ షేరింగ్ లో భాగంగా రేషన్ డీలర్ షిప్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు అంగన్వాడీ పదవులు గురించి పార్టీ శ్రేణులతో చర్చించడం జరిగింది.



# బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

## పేదలకు అందుబాటులోకి బియ్యం ,కందిపప్పు..... జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎస్ఓ విలియమ్స్







**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 17**

నిత్యావసర వస్తువులు తక్కువ ధరలకు పేదలకు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తుందని జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. కర్లపాలెం సిద్దేశ్వర రైస్ మిల్లు ప్రాంగణంలో బాపట్ల తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు ప్రత్యేక కౌంటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో బియ్యం ,కందిపప్పు ధరలు పెరుగుతున్నాయన్నారు.ప్రత్యేక కౌంటర్లో మేలైన బియ్యం కేజీ 49 ,కందిపప్పు కేజీ 160 రూపాయలకు విక్రయాలు జరుగుతున్నాయన్నారు.వీటిని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఓ విలియమ్స్, సివిల్ సప్లై డిటి ఓంకార్ ,తసీల్దార్ నిర్మలానంద బాబా ,మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య, ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష ,మాజీ ఎంపీటీసీ కట్టా సుజాత ,మంతెన వెంకటరామరాజు( బొట్టులరాజు) ,రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నాయకులు పబ్బిశెట్టి వెంకటరంగరావు ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడు ప్రమాదవశాత్తు మృతి

### -మరో వ్యక్తికి తీవ్ర గాయాలు





**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 17**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి, ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో,వాహనంపై పయనిస్తున్న ఇరువురిలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. భట్టిప్రోలు ఎస్సై కాసుల శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, కొల్లూరు మండలం తురకపాలెం కు చెందిన వాగోలు కోటేశ్వరరావు, పాములు ఇరువురు బుధవారం ఉదయం తురకపాలెం నుండి వ్యవసాయ పని నిమిత్తం వెల్లటూరుకు వచ్చారు.వ్యవసాయ పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో వెల్లటూరు గ్రామం బయట ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రక్కనున్న కాలువలో బండితో సహా ఇరువురు పడిపోయారు. సంఘటన ప్రాంతంలో ఉన్న చెట్టుమోడు మొన ముఖానికి పొడుచుకోగా కోటేశ్వరరావు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు.బైక్ వెనుక వైపున కూర్చున్న పాములు గాయాలతో బయటపడ్డాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేర మృదేహానికి శవ పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

## నేడు చినలాటిరిఫి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ కు అంతరాయం

### ఏఈ: శ్రీనివాసరావు



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 17:**

మండలంలోని చినలాటిరిఫిలో ఉన్న 33 కేవీ సబ్ స్టేషన్ లో గల నరసాపురం, పెదలాటిరిఫి 11 కేవీ ఫీడర్లలో ట్రీ కటింగ్ కారణముగా పై రెండు ఫీడర్ల పరిధిలో ఉన్న గ్రామాలకు నేడు అనగా గురువారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఈ ఫీడర్ల పరిదిలోని పెదలాటిరిఫి, వెంకంపేట, జానకంపేట, సరసాపురం, నాయుడుపాలెం, క్రిష్ణాపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనున్నదని ఆయన అన్నారు. వర్షాలు మొదలవుతున్నందున లైన్ కింద చెట్ల వలన కరెంటుకు అంతరాయం ఏర్పడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని కరెంటుకు అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరాను అందించేందుకు వీలుగా ట్రీ కటింగ్ చేస్తున్నామన్నారు. కావున ఆయా గ్రామల పరిధిలో ఉన్న విద్యుత్ వినియోగధారులు విద్యుత్ సిబ్బందికి సహరించాలని ఏఈ శ్రీనివాసరావు కోరారు.

## గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ శ్రీనివాసరావు బదిలీ

**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసరావు కుప్పం మున్సిపాలిటీకు బదిలీ అయ్యారు. ఆయన ఎన్నికల ముందు గిద్దలూరు కు బదిలీ పై వచ్చారు ఎన్నికల సమయంలో సహాయ ఎన్నికల అధికారి



గా భాద్యతలు నిర్వహించి ఉత్తమ ఏ ఆర్ ఓ అవార్డు నదుకున్నారు గిద్దలూరు కమీషనర్ గా అనతికాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్నారు గిద్దలూరు శాసన సభ్యులు ముత్తు ముల ఆశోక్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి కితాబిచ్చారు. ప్రస్తుతం ఇన్చార్జి గిద్దలూరు కమిషనర్ గా నగర పంచాయతీ ఏఈ ని నియమించారు.

# క్రియాశీలక సభ్యత్వ లక్ష్యం భద్రమైన భవితవ్యం సామాజిక బాధ్యత

## రాష్ట్ర పునర్నిర్మాణంలో అందరం భాగస్వామ్యువుదాం -సోమరౌతు.అనూరాధ

**భట్టిప్రోలు పెన్ పవర్ జూలై 17**



జనసేన పార్టీ సిద్దాంతాలు, భావజాలం నచ్చి తన వెంట నడిచే కార్యకర్తలను కన్నబిడ్డల్లా చూసుకునే నాయకుడు పవన్ కల్యాణ్ అని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు.బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభం కానున్న నేపధ్యంలో ఆమె మాట్లాడారు.కష్టం, ధర్మం తెలిసిన మహోన్నతమైన నాయకుడు పవన్ కల్యాణ్ అంటూ కొనియాడారు.జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యతం అనేది సామాజిక బాధ్యతతో కూడుకున్నదన్నారు.ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కార్యకర్తల భద్రమైన భవితవ్యం కోసం జనసేనాని ప్రమాద భీమాతో కూడిన సభ్యత్వాన్ని రూపొందించారని పేర్కొన్నారు.అనుకోని ప్రమాదం జరిగినప్పుడు కార్యకర్తలకు,వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్న ధైర్యాన్ని ఇవ్వటమే క్రియాశీలక సభ్యత్వ లక్ష్యమన్నారు.గత సంవత్సరంలో సుమారు ఆరు లక్షలకు పైగా క్రియాశీలక సభ్యత్వాలు నమోదు అయ్యాయని,ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి విజయంలో వీరంతా క్రియాశీలకంగా పనిచేశారన్నారు.ఈ నెల 18 నుంచి 28 వ తారీఖు వరకు జరిగే క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమాన్ని రికార్డు స్థాయిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన వ్యవస్థలన్నింటినీ పునర్నిర్మాణం చేసేందుకు అహరహం కృషిచేస్తున్న జనసేనానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సోమరౌతు అను రాధ అన్నారు.

# మొహారం వేడుకల ముగింపు

## మొహరం పండగ త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకునే పండుగ

## -అందరికి ప్రీతిపాత్రుడు ఖాదర్ వళి స్వామి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

హసన్, హుస్సేన్ అనే ముస్లిం వీరుల స్మారకార్థం శోక తప్త హృదయాలతో జరుపుకునే కార్యక్రమమే మొహర్రం. ముస్లింలు హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో దీనిని జరుపుకుంటారు. పది రోజుల పాటు జరిగే కార్యక్రమాలలో ఇస్లాంకు సంబంధించిన ప్రవచనాలు, మహ్మద్ ప్రవక్త బోధనలు వినిపిస్తాయి. హిజ్రీ శకం ప్రకారం ముహర్రమ్‌ను మొదటి నెలగా పరిగణిస్తారు. చంద్రుడి కళల ఆధారంగా ఈ మాసానికీ, ఈ మాసంలోని పదవ రోజుకూ చాలా ప్రాముఖ్యం ఉంది. ఆ రోజును 'ఆఘూరా'అంటారు. అఘూరా గురించి ఎంతో మంది మహనీయులు ఎన్నో విషయాలు తెలియజేశారు.మొహర్రం నెల పదో రోజున పీర్లను ఊరేగింపు నిర్వహిస్తారు. ఈ సమయంలో పెద్దఎత్తున హజ్రత్ ఇమాం హుస్సేన్‌కు గుర్తుగా పంజా ప్రతిమలను ఊరేగించి తమ సంతాపం ప్రకటిస్తారు. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం తొలి మాసాన్ని మొహర్రం నెలగా పిలుస్తారు. అయితే ఈ నెలలోని పదో రోజుకు ఓ ప్రత్యేకత ఉంది. గిద్దలూరులో ఖాదర్ వళి స్వామి అందరికి ప్రీతిపాత్రుడు చివరి రోజు ఆ స్వామి ని హిందు ముస్లీమ్ బేధం లేకుండా దర్శించుకొని ఆశీస్సులు తీసుకుంటారు స్వామికి మరమరాలు చల్లి మొక్కులు చెల్లిస్తారు ఖాదర్ వళి స్వామి సర్కార్ చావిడి వరకు వెళ్ళి ఆ చావిడి పీర్లను తోడ్కొని వస్తారు అనంతరం అందరు స్వాములు కలసి వాగు వద్దకు వెళ్తారు దీంతో పీర్ల పండుగ మొహారం వేడుకలు ముువుస్తాయి.

# టిడిపి పార్టీ మహిళ విభాగ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు కావ్య





**కావలి పెన్ పవర్ జూలై 17**

కావలి స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహిళా విభాగం కార్యకర్తలతో బుధవారం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి మహిళకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉండి కాపాడుకుంటానని, అలాగే మీ ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కావలి నియోజక వర్గం అభివృద్ధి లో పరుగులు తీస్తుందని అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని సభాముఖంగా వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి చౌదరి ,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆరిషియాబేగం, మలిశెట్టి విజయలక్ష్మి ,మాజీ కౌన్సిలర్లు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందులను పరామర్శించిన మాగుంట



**పొదిలి, పెన్ పవర్ జూలై 17**

ఇటీవల కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని, ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిని బుధవారం నాడు ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా నారాయణరెడ్డి తో మాగుంట మాట్లాడి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు అలాగే కందుల త్వరగా కోలుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి గట్టి కృషి చేయాలని పార్లమెంటు సభ్యులు బాగుంట శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

## వంతెనను ఢీకొన్న లారీ నిలిచిపోయిన ట్రాఫిక్



**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

గిద్దలూరు మండలం దిగువ మెట్ట నల్లమల అటవీ ప్రాంతంలో బుధవారం పాత రైల్వే వంతెన పిల్లర్ గోడలను లారీ ఢీ కొట్టింది. లారీలో సాంకేతిక లోపం తలెత్తి అక్కడికక్కడే నిలిచిపోయింది. దీంతో అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిపోయింది. గిద్దలూరు నుంచి నంద్యాలకు వెళ్లే వాహనదారులు అలానే నంద్యాల నుంచి గిద్దలూరు కు వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

## నూతన ఎస్పీని కలిసిన గిద్దలూరు సీఐ సోమయ్య



**గిద్దలూరు పెన్ పవర్ జులై 17**

ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఏఆర్ దామోదరను గిద్దలూరు అర్బన్ సీఐ .వీర సోమయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

## చేనేత శాఖా మంత్రిణిని సత్కరిస్తున్నచేనేత నేతలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 17:**

మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో చేనేత-జౌళి శాఖ మంత్రిణి యస్ సవిత ను భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన పలువురు చేనేత నేతలు,తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు మంత్రికి పుష్పకూర్చాలని నుంచి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారుచేనేత సమస్య లను ఆమెకు వివరించారు.మంత్రిని కలిసిన వారిలో పులిమి.డోలా శివకుమార్ (తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి) డోకుపర్తి.గోపాలరావు ఆకురాతి.చిరంజీవి తిరువీధుల.కాళిదాసు తదితరులున్నారు.

## యాత్రకు మద్దతుగా ముస్లిమ్స్ ధన్యవాదాలు తెలిపిన తిరువీధి

**కావలి పెన్ పవర్ జులై 17**

కావలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరిగి ప్రసాదు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే గెలుపు ముందుగానే తను మ్రొక్కు తీర్చుకోవాలని అనుకున్న సమయంలో కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయాత్ర వాయిదా పడింది. అయితే గెలిచిన అనంతరం కావలి శ్రీ వెంకటేశ్వర దేవస్థానం నుండి పాదయాత్రగా బయలుదేరి కొండ బిట్రగుంట వరకు నాతో మార్గం మధ్యలో ముంగమూరు ఆదరణ కేంద్రంలో బిస్కెట్స్, భోజనాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమని, నాకు సహకరించిన ముస్లిం నాయకులైన ఆసిఫా, ఆన్సర్ వారు పార్టీతో సంబంధం లేకుండా హిందూ, ముస్లిం ఐక్యంగా కుల మతాలతో సంబంధం లేకుండా నాకు తోడుగా, అండగా ఉన్న వీరికి తిరివీధి ప్రసాదు ధన్యవాదాలు తెలిపారు.



# అత్యుత్సాహంతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

## చీరాల రూరల్ ఎస్.ఐ. యం.వి.శివకుమార్





**చీరాల, జూలై 17,పెన్ పవర్**

సముద్రస్నానానికి వచ్చే యాత్రి కులు అత్యుత్సాహంతో, ప్రాణా ల మీదికి తెచ్చుకోవద్దని,చీరాల రూరల్ ఎస్.ఐ. యం.వి.శివ కు మార్ హితవు పలికారు.తీర ప్రాంతంలో నిరంతరం చేపడు తున్న నిఘా చర్యలలో భాగం గా, వాడరేవు, రామాపురం తీర ప్రాంతాలలోని బీచ్ ల వద్ద, సముద్ర స్నానానికి వచ్చిన యాత్రికులకు, అవగాహనా స దస్సు నిర్వహించి, పలు సూచ నలు చేశారు. సముద్ర తీరంలో, సముద్రంలో వాహనాలతో ఫీ ట్లు చేయటం, సరదా పేరిట అత్యుత్సాహంగా సముద్రంలో లోతుకు వెళ్లడం ప్రాణాలకే ప్ర మాదం అన్నారు. క్షణికానందం కోసం ప్రాణాలను పోగొట్టుకొని, కుటుంబ సభ్యులు క్షోభ పడే దుస్థితిని తీసుకురాకూడదన్నా రు. సముద్ర స్నానం చేసేవారు లోతట్టు ప్రాంతానికి వెళ్లకుండా, రెండవ అల దాటకుండా, తీరం వెంబడే సముద్ర స్నానం చేస్తే మంచిదన్నారు. ఎవరి సామాన్ల కు వారే భద్రత వహించాలని, దొంగలు ఉంటారు కాబట్టి అప్ర మత్తంగా ఉండాలని, మద్యం సేవించి, సముద్ర స్నానం చేయ రాదని, అది చాలా ప్రమాదమ ని హెచ్చరించారు.వాహనాలను సముద్రంలోకి తీసుకొని రాకూ డదన్నారు. అపరిచిత వ్యక్తులు అమ్మే తినుబండారాలు కొనరా దని, చిన్న పిల్లలను వెంటే ఉం చుకొని, వారిని అనుక్షణం గమ నిస్తూ, సముద్ర స్నానాన్ని ఆచ రించాలన్నారు. పోలీసు వారు తెలిపే నియమ నిబంధనలను పాటించి, పోలీసు వారికి సహక రించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆషాడశుద్ధ ఏకాదశి సత్యదేవుని సామూహిక వ్రతాలు



**పెన్ పవర్ పామూరు జూలై 17**

తొలి ఏకాదశి (ఆషాడశుద్ధ ఏకాదశి) పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక రమా సమేత వీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రమాసమేత సత్యనారాణస్వామివారి మూల విగ్రహాలకు పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమపూజ, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం 127 దంపతులచేత అర్చకులు చిమట కార్తీక్లు వేదమంత్రాలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహింపజేశారు. అదేవిధంగా వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.వి.మనోహర్, ఏయంసీ మాజీ వైస్ ఛైర్మన్ దరిశి రాము, వాసవీమాత ఆలయ ఛైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, సత్యనారాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు దరిశి కాళేశ్వరరావు, మెంటా బాలరాఘవులు, సొల్లేటి శ్రీనివాసులు, గోడ్డు దయాసాగర్రావు, పువ్వాడి క్రిష్ణ, కోట నరసింహారావు, భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ జర్నలి స్టుల ర్యాలీ







**చీరాల, జూలై 17, పెన్ పవర్**

మీడియా ప్రతినిధులను చులకనగా మాట్లాడిన వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వైఖరిని నిరసిస్తూ, చీరాలలో జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. తక్షణమే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ విజయసాయిరెడ్డి, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గౌరవ హో దాలో ఉండి, ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా ను, కించపరిచేలా మాట్లాడిన విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని, రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు లపై జరుగుతున్న దాడులను ఖండించారు. విజయసాయి రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ, పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ గా తహసిల్దార్ కార్యాలయం కు చేరుకుని, ధర్నా చేసి నిరస న తెలిపిన అనంతరం, వైసిపి ఎంపి విజయ సాయిరెడ్డి పై తగిన చర్యలు తీసుకునేలా, ప్రభుత్వానికి తెలియజేయాలని వినతిపత్రం అందజేశారు.కార్య క్రమంలో చీరాల జర్నలిస్టులు, మద్దతుగా టిడిపి, జనసేన, బి జెపి, ఆయా పార్టీల, ప్రజా సం ఘాల, సంస్థల నాయకులు పాల్గొన్నారు.

## దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కారంచేడు మృత వీరులకు ఘన నివాళులు

**దర్శి, పెన్ పవర్ జులై 17**

రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు రాచపూడి మోషే అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కారం చేడు మృతవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ. రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ లు మాట్లాడుతూ గత 39 సంవత్సరాలు క్రితం జరిగిన కారంచేడు ధమనకాండ నేటికీ మానని నెత్తుటి గాయంగానే ఉందని అన్నారు. ఆనాడు జరిగిన ఘోరమైన అహంకారిత దాడిలో అమరులైన దళిత వీరులు ఆలీ సమ్మ. దుడ్డు మోషే. దుడ్డు రమేష్. తేళ్ల యెహోషువ. తేళ్ల మోషే. తేళ్ల ముత్తయ్య. దుడ్డు అబ్రహం నేలపై నెత్తురాలకి నెత్తుటికి విత్తులై నేలకొరిగిన రోజన్నారు. దళితుల నెత్తుటి అంకురార్పణకు నడిచిన ఈ దారుణ మారణ కాండకు 35 ఏళ్ల అన్నారు. అగ్రకుల దుహాకారుల ఉన్మాదుల దాడిలో అమరులైన కారంచేడు మృతవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు తెలియజేస్తున్నామన్నారు . రాష్ట్రంలో మరొకసారి దళితులపై దాడులు జరగకుండా పటిష్టంగా అట్రాసిటీ కేసును అమలుపరచాలని. ఎస్టీలకు రావాల్సిన రాయితీలు సక్రమంగా వచ్చే లాగున చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గంధం ఇర్మియ. దళిత నాయకులు. పలు ప్రజా సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి వారి

# తిరునాళ్ళ మహోత్సవం







**పెన్ పవర్ పామూరు జూలై 17**

పట్టణంలో అంకాలమ్మ వీధి నందు బుధవారం ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరునాళ్ళ మహోత్సవం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో జరిగినది. సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారి మేళ తాళాలతో స్వామి వారి గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు, మరియు , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ తిరుమలయ్య, వేముల మల్లికార్జున, దేవుళ్ళ సుబ్బరాయుడు, దేవల పెద్దన్న, ఎర్ల రమేష్, వేముల గురవయ్య, వేముల నారాయణ, బత్తుల వెంకటయ్య, వడ్డేపాలెం యూత్ ఫోర్స్అధిక సంఖ్యలో, కార్యక్రమం భక్తులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన

# చాతుర్మాస్య వ్రత దీక్ష



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 16:**

మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో బుధవారం చాతుర్మాస్య ప్రతిదీక్షలు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. సాధన మండలి బ్రహ్మ విద్యాశ్రమంలో బుధవారం ఉదయం గం 9 లకు ఆగమ వర్యులు శ్రీమాన్ దీవి నాగ శేషు వారిచే జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం ఉభయ భాషా ప్రవీణ హరి అన్నయ్య శాస్త్రి వారిచే ఓంకార పతాకావిష్కరణ జరిపారు.గం10 లకు ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని హరి అన్నయ్య శాస్త్రి నిర్వహించారు.గం 12లకు మహిళా భక్తులచే సాధన మండలి అధ్యక్షురాలు బుర్లె అరుణకుమారి నేతృత్వంలో కర్పూర యజ్ఞంను ఘనంగా నిర్వహించారు. అనంతరం అరుణకుమారి మాట్లాడుతూ చాతుర్మాస్య నాలుగు నెలలు,రోజుకు ఒక మాల(108)చొప్పున జరుగుతుందని,స్త్రీలు పురుషులు పిల్లలు ఎవరైనా ఈ వ్రతాన్ని చేయవచ్చునని అరుణకుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకలు రావిక్రింది లక్ష్మీనరసింహారావు





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జూలై 17**

పట్టణంలోని భారత్ గ్యాస్ మేనేజర్ రావి క్రింది లక్ష్మీ నరసింహారావు 44 సంవత్సర వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా తొలి ఏకాదశి పర్వదినాన ప్రవర్తించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భారత పెట్రోల్ వద్ద కేక్ కట్ చేయడం జరిగింది అనంతరం భారత్ పెట్రోల్ సేల్స్ ఆఫీసర్ ఎస్ శ్యాం కుమార్ సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి క్రింది సుబ్బరత్నం. కొప్పుల సుబ్బారెడ్డి. దుగ్గంపూడి చెన్నారెడ్డి కల్లే ఏడుకొండలు టిడిపి నాయకులు స్నేహితులు శ్రేయోభిలాషులు భారత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల కై పల్లాను కలిసిన బిజెపి శ్రేణులు





**గాజువాక: పెన్ పవర్ , జూలై 17**

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు , గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ను తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలసి నామినేటెడ్ పోస్టుల్లో బిజెపి నాయకులకు కార్యకర్తలకు అవకాశం కల్పించాలని బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు కోరారు, గాజువాక బిజెపి తరపున ఆగస్టు నెల మొదటి వారంలో అభినందన సభకు ముఖ్య అతిధిగా రావాలని ఆహ్వానించామని కేఎన్ఆర్ తెలిపారు . సానుకూలంగా స్పందించిన శాసనసభ్యుడు పల్లా శ్రీను వార్డుల వారీగా బిజెపి నాయకుల పేర్లు జాబితా తనకు ఇవ్వాలని చెప్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు ములకలపల్లి ఈశ్వర రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోండా ఎల్లాజి రావు, ఉక్కునగరం మండల అధ్యక్షుడు పి.నాగేశ్వరావు ,బీజేపీ అగణంపూడి మండల అధ్యక్షులు కోసూరి తాతారావు, బీజేపీ ఎస్.సి.మోర్చ జోనల్ ఇన్చార్జి ములకలపల్లి ప్రకాష్, చినగంట్యాడ మండల ఉపాధ్యక్షుడు బొత్స దిలీప్, 86 వార్డు అధ్యక్షుడు తండస వెంకట రావు, 85 వార్డు అధ్యక్షుడు ఆది సత్తిబాబు, సోషల్ మీడియా కో కన్వీనర్ సి.హెచ్. రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వాసవి మాత ఆలయ అధ్యక్షులుగా

# కోట వెంకట నరసింహ ప్రమాణస్వీకారం

## ఆర్యవైశ్యుల సహాయ సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తా





**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

కందుకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నూతన అధ్యక్షులుగా బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కోట వెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇనుమూరి నరసింహం, పాలక మండల సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి నూతన అధ్యక్షులు కోట వెంకట నరసింహం, గౌరవాధ్యక్షులుకొత్త వెంకటేశ్వర్లు,గౌరవ ప్రధాన కార్యదర్శి నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఆలయ పాలకమండలి సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన అధ్యక్షులు కోట వెంకట నరసింహంకు పూర్వపు అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు ఆలయ బాధ్యతలను అప్పగించారు. అమ్మవారి ఎదుట నూతన కమిటీ చేత ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ తన్నీరు మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమ్మవారి ఆలయాన్ని అందరి సహాయ సహకారంతో తన శక్తి వంచన లేకుండా అభివృద్ధి చేస్తానని ఆలయ అధ్యక్షులు కోట నరసింహం, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారికి బంగారు చీర చేయిస్తానని నూతన అధ్యక్షులు తెలిపారు. పూర్వ ఉపాధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు చేసిన సేవలను గుర్తించి ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షులు కోట నరసింహమును ఆర్య వైశ్యులు, నరసింహ మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, తాతా లక్ష్మీనారాయణ,కోటా కిషోర్, గుర్రం అల్లూరయ్య, లైఫ్ స్టైల్ చిట్టి, కొణిజేటి రవి బ్రదర్స్, రవ్వా శ్రీనివాసులు, నగర ఆర్యవైశ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త అడ్మిషన్లలో ప్రకాశం

# విజయ దుందుభి

### కరస్పాండెంట్ కంచర్ల రామయ్య



**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ (అటానమస్) ఈ ఏడాది ప్రవేశాలలో విజయ దుందుభి మోగించింది. సివిల్, మెకానికల్ బ్రాంచీలు మినహా అన్ని బ్రాంచీలు 100 శాతం కౌన్సిలింగ్ సీట్ల భర్తీ అయ్యాయని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మేనేజ్మెంట్ సీట్లు పది రోజుల క్రితమే నూరుశాతం భర్తీ అయినట్లు ఆయన వెల్లడించారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ పై మరోసారి విశ్వాసంతో తమ కాలేజీని ఎంపిక చేసుకున్నందుకు రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. వారి పిల్లలను తగిన రీతిలో తీర్చిదిద్ది విశ్వాసాన్ని నిలుపుకుంటామని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. "ఒక చేత డిగ్రీ – మరో చేత ఉద్యోగ పత్రం" హామీని నిలబెట్టుకొని భవిష్యత్తు తరాల పిల్లలను కూడా తమ కాలేజీలో చేర్చేలా వారి బిడ్డలను తీర్చిదిద్దామన్నారు. కంప్యూటర్ సైన్స్ (సి ఎస్ ఈ), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ (ఈసీ ఈ) బ్రాంచీలకు దీటుగా ఇతర బ్రాంచీల విద్యార్థులకు కూడా మంచి ఉపాధితో ప్రోత్సహిస్తామన్నారు. ప్రస్తుతం ఫైనల్ ఇయర్ పూర్తి చేసుకుంటున్న మెకానికల్ విద్యార్థులను హీరో హుండాయ్, ఆదాని కంపెనీలలో దాదాపు 40 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉదాహరణగా పేర్కొన్నారు.

## కాకినాడ ఫోటో ఎక్స్‌పో పోస్టర్‌ను లాంచ్ చేసిన స్టేట్ జాయింట్ సెక్రెటరీ శ్రీను

**పరవాడ ( పెన్ పవర్ )జూలై 17**

పరవాడ మండల కేంద్రం లో భావన స్టూడియో దగ్గర కాకినాడ లో ఆగష్టు 3,4 తేది లలో ఏర్పాటు చేస్తున్న ఫోటో ఎక్స్‌పో కీ సంబంధించిన పోస్టర్ ను స్టేట్ జాయింట్ సెక్రటరీ శ్రీను ఆధ్వర్యంలో లాంచ్ చెయ్యటం జరిగింది. ఈ ఎక్స్‌పో ని ప్రతీ ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఉపయోగించుకోవాలని తేలిపారు . అలాగే ఈ ఎక్స్‌పో లో కొత్త కొత్త అప్డేటెడ్ కెమెరా లు, లెన్స్ లు మరియు వర్కుషాప్ లు పెడుతున్నట్లు ఎక్స్‌పో ఆర్గనైజర్స్ తేలియజేసారు . ఈ కార్యక్రమం లో కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు పి. శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖుర్మాన్, గౌరవ సలహాదారులు రమేష్, గోపాల రాజు, మరియు ప్రెసిడెంట్ కల్యాణరావు తో పాటు పరవాడ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అస్సోసియేషన్ ప్రతినిధులు , యూనియన్ ఉప అధ్యక్షులు బాద్షా, అయ్యబాబు, సుధాకర్, నరేష్, నాని తదితరులు పాల్గున్నారు.

## కందుకూరు మండలంలో ఎస్ టి యు

# సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

ఎస్ టి యుకందుకూరు మండల శాఖ ఆధ్వర్యంలో కందుకూరు మండలంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజ మనోహర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకే గొడ్డలి పెట్టు గా ఉన్న 117 జీవోను రద్దు చేయాలని, తల్లికి వందనం అనే కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే గుర్తింపు చేయాలని మాట్లాడటం జరిగింది. హై స్కూల్స్ ప్లస్ లో టీచర్స్ ని సర్దుబాటు చేసేటప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులు మేరకే సర్దుబాటు చేయాలని, ఏ ఉపాధ్యాయుని,ఉపాధ్యాయుడి మీద పని భారం లేకుండా చూడాలని కోరారు. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సిహెచ్ ఆదినారాయణ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాకుండా, సరైన విధానాలను అమలుపరుస్తూ విద్యావస్థను పురోగామి దిశలో ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ కన్వీనర్ జి వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుల మేకల మోహన్ రావు, కందుకూరు మండల అధ్యక్షులు గల్లా వెంకట్రావు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్కే హబీబుల్లా, మండల కార్యదర్శి కే రాంబాబు, మండల ఉపాధ్యక్షులు డి సుధాకరరావు పాల్గొన్నారు.

# కారంచేడు అమరులకు నివాళులు



**కందుకూరు పెన్ పవర్, జూలై 17:**

కారంచేడు అమరవీరుల సంస్మరణ సందర్భంగా కందుకూరు అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన నివాళి కార్యక్రమంలో జాషువా సాహిత్య సాంస్కృతి సంస్థ,ఏఏడి అసోసియేషన్, దమ్మచక్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అగ్రకుల దురంకారానికి వ్యతిరేకంగా నిలబడి తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించిన దళిత మృతవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ పలువురు సందేశం ఇచ్చారు. న్యాయవాది, పాలపిట్ట దీర్ఘ కావ్య రచయిత ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ఈ దేశ మూలవాసులైన దళిత, బహుజన రాజ్యాధికార స్థాపన జరిగితేనే కులతత్వం,మతతత్వం, అమానుషత్వం అంతమవుతుందని తెలిపారు. సామాజిక ఉద్యమ నేత గేరా చిరంజీవి మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన గణతంత్ర, లౌకిక,ప్రజాస్వామ్య బద్ధంగానే వివక్షతల మీద పోరాడాలని అంబేద్కర్ బాటలోనే కొనసాగాలని తెలిపారు. ధమ్మచక్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఉపాసకులు గాండ్ల హరి ప్రసాద్ మాట్లాడుతూ కారంచేడు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే గౌతముడు చూపిన సమానత్వం,సౌభ్రాతృత్వం వెలుగులో మానవాళి జీవనం కొనసాగించాలని తెలిపారు.ఏఏడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు చనమాల కోటేశ్వరరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ భారతదేశంలో దళిత, బహుజనులు జీవన హక్కుల కోసం పోరాటం కొనసాగించవలసి వస్తూనే ఉందని దానికి కారంచేడు మృతవీరుల స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంది వెంకట గిరిబాబు, మిడసల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానసభను జయప్రదం చేయండి

**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల19 శుక్రవారం సాయంత్రం 6.00 గంటలకు పట్టణంలోని పామూరు రోడ్డు లోని శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ఆత్మీయ సన్మాన సభ ఏర్పాటు చేస్తున్నట్లు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ముందుగా ర్యాలీ సాయంత్రం 3.00 గంటలకు పట్టణంలోని చర్చి సెంటర్ దగ్గర ఉన్న డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలు మాల వేసి ప్రారంభించి అక్కడినుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు విగ్రహాలకు పూల మాలలు అలంకరించి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ కొనసాగుతుందని కనుక నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఎస్సీలు పాల్గొని ఆత్మీయ సన్మానాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలోచ దలవాడ కొండయ్య, గోచిపాతల మోషే,పులి నాగరాజు,లింగాబత్తిన మాల్యాద్రి, రెబ్బవరపు మాల్యాద్రి, బద్దిపూడి శిఖామణి,మట్టిగుంట శ్రీనివాస రావు, నత్త తిరుమలరావు, మనికే మాల్యాద్రి,దువ్వూరి రమేష్ బాబు,కరేటి ప్రభాకర్, బద్దిపూడి సంజీవరావు, మెండా లెనిన్ బాబు, తలారి సురేష్, ఉచ్చులూరి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



## కోటా నరసింహంకు శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి







**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకమండలి నూతన అధ్యక్షుడిగా కోట నరసింహం ఎన్నికైన సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం నరసింహం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. దేవస్థానం అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, కోట నరసింహం, ఆర్యవైశ్య ప్రముఖులు కూడా ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆర్యవైశ్య పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ లలిత ఎక్స్ క్లూజివ్ అవుట్ లెట్ ను ప్రారంభించిన ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, జూలై 17:**

కందుకూరులోని పామూరు రోడ్డులో శ్రీ లక్ష్మీవెంకటసాయి ఆయిల్స్ నిర్వాహకుల ఆహ్వానంతో, నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లలిత ఎక్స్ క్లూజివ్ అవుట్ లెట్ ను బుధవారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులను తృప్తిపరుస్తూ, నాణ్యమైన సరుకులు అందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, లవఫణీంద్ర ఆర్య వైశ్యులు కొత్తూరి వెంకట సుధాకర్, కోట కిషోర్, మురారిశెట్టి వెంకట సుబ్బారావు, సుధీర్, వేముల సుకుమార్, బొగ్గవరపు రమేష్, ఇస్కాల మురళీకృష్ణ, కాకర్ల సురేష్, కందుకూరు పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిజెపి నియోజకవర్గ స్థాయి సమావేశం

**కందుకూరు పెన్ పవర్, జూలై 17**

గురువారం సాయంత్రం 4 గంటలకు స్థానిక భాజపా కార్యాలయంలో అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశము జరుగుతుందని కందుకూరు నియోజకవర్గ బిజెపి సమన్వయకర్త ఘట్టమనేని హరిబాబు తెలిపారు . ఈ సమావేశమునకు భాజాపా నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు శీపారెడ్డి వంశీధర రెడ్డి హాజరు అవతారని తెలిపారు. కావున నియోజకవర్గ పరిధి లోని నాయకులు, కార్యకర్తలు, వివిధ భాద్యతలు గలవారు, అభిమానులు పాల్గొన వలసినదిగా గట్టమనేని హరిబాబు కోరారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole -523225, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, And Published at H.NO: 46-130-1535, Plot No :51, Beside B.V. Subbaiah School, Pernamitta, Ongole, Andhrapradesh-523225, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# మున్సిపాలిటీలో తాగునీటి వ్యవస్థ అస్థవ్యస్తం...!

## చిలకలూరిపేటలో పైప్ లైన్ లీకులమయం.. 1లీకుల పేరుతో లక్షల రూపాయలు వారి జేబుల్లోకి...

## అర్హతలేని ఉద్యోగి.. ఒకే ప్రాంతంలో పాతుకు పోయిన సిబ్బంది...

## ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రత్తిపాటి. శివారు ప్రాంతాలకు సైతం స్వచ్ఛమైన తాగునీరు కుళాయిల ద్వారా అందించేందుకు మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృతనిశ్చయంతో ఉన్నారు...









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 17**

అత్యధిక జనాభా కలిగిన మున్సిపాలిటీల్లో చిలకలూరిపేట మున్సిపాలిటీ ఒకటి. మున్సిపాలిటీకి సంబంధించి అన్ని బాధ్యతల్లో ప్రజలకు తాగునీరు అందింటం ప్రధానమైంది. కేవలం మునిసిపాలిటీ సరఫరా చేసే నీటిపైనే చాలా మంది ఆధారపడి ఉన్నారు. అన్ని అవసరాలకోసం మునిసిపల్ నీటిని వినియోగిస్తారు. తాగునీటి చెరువుల నిండా నీరు ఉన్నా ఆ నీరు సక్రమంగా పంపిణీ చేయలేని పక్షంలో ఇబ్బంది తప్పవు. లీకుల మరమత్తులు, ఇతర సమస్యలను సరిదిద్ది సక్రమంగా కుళాయిల ద్వారా ఇంటింటికి అన్ని ప్రాంతాల ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉంటుంది. అయితే చిలకలూరిపేట మున్సిపాలిటీలో అలా జరుగుతుందా...? అంటే లేదనే సమాధానం వస్తుంది. నీటి సరఫరాలో తీవ్ర గందరగోళం నెలకొనే ఉంటుంది. ఎక్కడ చూసినా పైప్ లైన్ లో లీకులు... లీకుల వల్ల కలుషిత నీరు కుళాయిలలో కలిసి చిలకలూరిపేటలో వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంది. కొంతమంది లైన్‌మెన్లు, నీటి సరఫరా పర్యవేక్షణ అధికారికి ఈ పైప్ లైన్ లీకుల వల్ల జేబులు నింపుతాయి. ఈ పైప్ లైన్లు లీకులు చేయించడానికి సంబంధిత అధికారి తన కుటుంబ సభ్యుల్ని బంధువులను పెట్టుకొని లీకులు మమ అనిపించి నెలకు లక్షల్లో బిల్లులు కాజేస్తున్నట్లు సర్వత్ర ఆరోపణ వినిపిస్తున్నాయి. శివారు కాలనీలకు కుళాయిల ద్వారా నీరు అందవు. సరఫరా అయ్యే నీరు ఎంతసేపు, ఎప్పుడు విడదల చేస్తారో, లీకుల వల్ల ఏ అంటూ వ్యాధులు ప్రబులుతాయో తెలియదు.

**అర్హతలేని ఉద్యోగి.. ఒకే ప్రాంతంలో పాతుకు పోయిన సిబ్బంది...**

నీటి సరఫరా విభాగంలో పనిచేసే ట్యాప్ ఇన్స్పెక్టర్ను ఏళ్ల తరబడి ఎటువంటి అరతలు లేకున్నా అతన్నే కొనసాగిస్తున్నారు. గతంలో లీకులు సరిచేసే విభాగంలో పనిచేసిన ఇతను తన పలుకుబడిని ఉపయోగించుకొని ముఖ్య అధికారి పదవిని చేజెక్కించుకున్నాడు. దశాబ్దం పైగా టాప్ ఇన్స్పెక్టర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నాడు. ఏ ప్రభుత్వం మారినా కీలకమైన ఈ స్థానాన్ని భర్తీ చేయకపోవడం విశేషం. మరోవైపు ట్యాప్ లైన్‌మెన్లుగా వ్యవహరించే వారిని సైతం దశాబ్దాలుగా పనిచేసే ప్రదేశం నుంచి స్థానచలం లేకపోవడం కూడా వారిలో అంతులేని నిర్లక్ష్యానికి, అవినీతికి కారణమౌతుంది. వేలాది లీటర్లు వినియోగించే అపార్టమెంట్లు, రెస్టారెంట్లు, హోటళ్లకు మీటర్లు పనిచేయవు. వీరు నిర్ధారించిన నామ మాత్రపు ఫీజు మాత్రమే మున్సిపాలిటీకి జమవు అవుతాయి. మిగిలిన నగదు వీరి జేబుల్లోకి చేరుతుంటాయి.

**ట్యాప్ ఇన్స్పెక్టర్ కు గత పాలకుల అండ దండలు మేండు....**

వీరి అవినీతిపై ఫిర్యాదులు అందినా గత పాలకుల అండ దండలు మెండుగా ఉండటంతో ఇంతవరకు చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు విఫలమౌతున్నారు.

**ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రత్తిపాటి**

మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ప్రజల సమస్యల పరిష్కారం దిశగా ఉదయం 8:30 గంటల నుంచే ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి వస్తున్న విన్నతులను పరిశీలించి స్థానిక మునిసిపాలిటీ పై ప్రత్యేకంగా దృష్టి సారించి ప్రజల అవసరార్థం. త్రాగు నీరు స్ట్రీట్ లైన్స్ శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టారు అందులో భాగంగా శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించి పట్టణంలో శానిటేషన్ సమస్య లేకుండా చేశారు త్రాగునీటి విషయంలో చెరువులు పరిశీలించి అధికారులతో మాట్లాడి లీకులు ఎక్కడా లేకుండా ప్రజలు తాగునీటి సమస్య లేకుండా చేయాలని అధికారులు ఆదేశించారు.తాగునీటి వ్యవస్థను గాడిలో పెట్టి శివారు ప్రాంతాలకు సైతం స్వచ్ఛమైన తాగునీరు కుళాయిల ద్వారా అందించేందుకు మాజీమంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కృతనిశ్చయంతో ఉన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

**ఈ అధికారిపై చర్యలు లేవా...!?**

ఈ క్రమంలోనే మున్సిపాలిటీలో ఉన్న ట్యాప్ ఇన్సెపెక్టర్ పోస్టు ను మంజూరు చేయించి, లైన్‌మెన్లు, ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పుర ప్రజలు సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ఎంబిటీ సుభాని మేస్త్రి ని పరామర్శించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 17**

పట్టణ ప్రముఖులు ఎంబిటి సుభాని మేస్త్రి కొద్దిరోజుల క్రితం జరిగిన ప్రమాదంలో వైద్యం చేయించుకుని ఇంటికి చేరుకున్నారని తెలుసుకొన్న, శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి నివాసానికి విచ్చేసి పరామర్శించి ధైర్యంగా ఉండాలని మరి కొద్ది రోజుల్లో మీరు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆకాంక్షించారు. వారి వెంట సోమేపల్లి శ్రీనివాసరావు ,షేక్ జిలాని , యూత్, షేక్ నాసరవలి , ఏవీఎం సుభాని, షేక్ జిలాని, అడ్వకేట్,అత్తలూరి షరీఫ్,షేక్ మహబుల్లా, తదితరులున్నారు.

## గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠిని కలసిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 17**

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాధారణ బదిలీల్లో భాగం గా కీలకమైన గుంటూరు రేంజ్ ఐజీగా సమర్థుడైన అధికారిని నియమించడం మంచి పరిణామంగా భావిస్తున్నామన్నారు. గుంటూరులోని ఐజీ కార్యాలయంలో కలిసిన ప్రత్తిపాటి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి కేవలం ఆయనను కలవడం కోసం మాత్రమే వచ్చామని అంతకు మించి ఏమీ ప్రత్యేకత లేదన్నారు. ఈ సందర్భంగానే పల్నాడు జిల్లాలో శాంతిభద్రతలు, ఇతర అంశాలపైనా చర్చించినట్లు తెలిపారు.



## సాధ్యమైనంత త్వరలో రాష్ట్రం ఆర్థిక కష్టాల నుంచి బయటపడాలి

### ఏకాదశి సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామికి ప్రత్తిపాటి పూజలు: ప్రత్తిపాటి





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 17:**

రాష్ట్రం ఆర్థిక అగాథం నుంచి బయటపడాలని విశిష్ట తొలి ఏకాదశి పూజల సందర్భంగా ఆ విష్ణు మూర్తిని వేడుకున్నట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. రాష్ట్రానికి శాపంగా మారిన వైకాపా పాపాల నుంచి విముక్తి లభించాలని, ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సంపదలతో నిండాలని ఆ దేవుడిని కోరుకున్నానన్నారు . ఆ చల్లని కృపతో రాష్ట్రం ఆర్థిక కష్టాలు తీరి, అభివృద్ధి పరుగులు తీయాలని. ప్రజలందరికి ఆనందం, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు చెప్పారాయన. బుధవారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోనే ప్రముఖ శైవ క్షేత్రం అయిన కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామిని ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. కొండ దిగువన ఉన్న కాకతీయ సత్రంలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, కూటమి ప్రభుత్వంపై మెండుగా ఉండాలన్నదే అందరి ఆకాంక్ష అన్నారు. ధర్మం పాటించే, గౌరవించే పాలనలో తప్పకుండా కోరిన కోరికలు తీరతాయనే నమ్మకంతో ఉన్నామన్నారు. రాష్ట్ర పునర్ని ర్మాణం, బ్రాండ్ ఏపీ బలోపేతం దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టే ప్రతిపని విజయవంతం కావాలని ప్రత్యేకంగా కోరుకున్నట్లు తెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## ఆర్టీసీ కార్మికులను నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి

### ప్రత్తిపాటిని సత్కరించిన చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు: ప్రత్తిపాటి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 17:**

రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులను మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి స్థాయిలో నమ్మించి మోసం చేసిన వ్యక్తి మరొకరు లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. అంతకు ముందు వరకు ప్రగతిరథ చక్రాలుగా ఉన్న ఆర్టీసీ జగన్ దెబ్బతో రోడ్డున పడే దుస్థితి దాపురించిందని, కార్మికుల సంక్షేమాన్ని పూర్తి విస్మరించారన్నారు. విలీనం పేరిట కూడా ఆర్టీసీ కార్మికుల ప్రయోజనాలను కాలరాసి వారు కోలుకోలేని విధంగా దెబ్బ తీసిన దుర్మార్గుడు జగన్‌అని మండిపడ్డారు. చిలకలూరిపేట ఆర్టీసీ డిపో ఉద్యోగ సంఘాలు బుధవారం ప్రత్తిపాటి పుల్లారావును ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వరమే స్పందించారని ఆయనకు వారంతా కృతజ్ఞతలు తెలిపారు. భారీ గజమాలతో పాటు శాలువతో ప్రత్తిపాటిని సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి ఆర్టీసీకి నూతన జవసత్వాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉందన్నారు.



కొత్తబస్సులు, సర్వీసుల పెంపు, కార్మికుల ప్రయోజ నాల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రణాళికలతో ఉన్నారని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీకి మరింత ఆదరణ, ఆదాయం రెండు పెరుగుతాయన్నారు. 2019 ఎన్నికల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని హామీ ఇచ్చిన జగన్ పేరుకి చేసినా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని ప్రయోజనాలు కల్పించలేదు సరికదా ఆర్టీసీలో ఉన్నప్పుడు దక్కిన అనేక సదుపాయాలనూ కోసేశారు, బకాయిలనూ చెల్లించలేదన్నా రు. విలీనం జరిగి ఏళ్లు గడుస్తున్నా వారికి ఏ పింఛను ఇస్తారో చెప్పలేదని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆ సమస్యలన్నీ పరిష్కరించాల్సి ఉందన్నారు.

## విశాఖపట్నం రేంజ్ డీ.ఐ.జీ గా గోపీనాథ్ జెట్టి ఐ.పి.ఎస్ బాధ్యతలు





**విశాఖ సిటీ,పెన్ పవర్, జూలై 17**

రాష్ట్రం లో జరిగిన ఐపీఎస్ ల బదిలీల్లో భాగంగా విశాఖ రేంజ్ డీ.ఐ.జీ.గా గోపీనాథ్ జట్టి ఐ.పీ.ఎస్, రేంజ్ పోలీస్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వీరు 2008 ఐపీఎస్ బ్యాచ్ కు చెందినవారు. గోపినాథ్ జట్టి ఐ.పీ.ఎస్ 2010 జనవరి నుండి 2010 సెప్టెంబర్ వరకు విశాఖ పట్నం రురల్ జిల్లాలో శిక్షణ అనంతరం 2010 అక్టోబరు నుండి 2011 మార్చి వరకు గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గాను, 2011 ఏప్రిల్ నుండి 2013 ఏప్రిల్ వరకు ఏ.ఎస్పీ చింతపల్లి గాను, 2013 నుంచి 2014 సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, గుంటూరు, 2014 నుంచి 2016 వరకు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, తిరుపతి, 2016 నుం డి 2017 వరకు 6%శినీ% బెటాలియన్ కమాండెంట్ గాను , 2017 నుండి 2018 సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్, కర్నూలు, 2019 నుండి 2022 వరకు %ఊ.ఊ.ఈ% చీఫ్ విజిలెన్స్ ఆఫీస ర్, ఏప్రిల్, 2022 నుండి గ్రే హౌండ్స్ డీఐజీ గాను పనిచెయ్యడం జరిగింది. చింతపల్లి సబ్ డివిజ న్ ఏఎస్పీ గా విశాఖపట్నం రూరల్ జిల్లాలో పనిచేసిన అనుభవం వలన, విశాఖపట్నం రేంజ్ పై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. ఈ సం దర్భంగా మీడియా ప్రతినిధులతో రేంజ్ డీ.ఐ.జీ మాట్లాడుతూ తన పరిధి లోని ఎ.స్పీ.లు, ఇత ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి తమ శాఖ లోని అన్నివిభాగాల లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నేర నియం త్రణకు మరియు శాంతి భద్రతల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోని, ప్రాథమిక పోలీసింగ్ (బేసిక్ పోలీసింగ్) అమలు జరిగే విధంగా కృషి చేస్తానని అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పోలీ స్ స్టేషన్ స్థాయి లో అందరికీ న్యాయం జరిగేలా చేయటమే తన ప్రథమ కర్తవ్యం అని తెలిపారు. అదే విధంగా నక్సల్స్ ప్రాబల్యం కలిగి ఉన్నా ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ముఖ్య ముగా గంజాయిని నిర్మూలించేందుకు ప్రత్యే కంగా దృష్టి సారించి తగు చర్యలు చేపడతామ ని, తాను అన్నివేళలా ప్రజలకు అందుబాటు లో ఉంటానని, వార్తలు ప్రచురించే ముందు తనను లేదా జిల్లా ఎ.స్పీ.లను సంప్రదించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లాలని ఆయన మీడియాను కోరారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఐజీ గారిని రేంజ్ పరిధిలోని, పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.